# తడిసిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలి



తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మే4: కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాలు మేరకు మండలంలోని చీకటయపాలెం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో గత 20 రోజుల నుండి ఏమాత్రం ధాన్యాన్ని కొనుగోలు చేయటం వల్ల వర్షానికి తడవడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టుకోవడానికి స్థలం లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. కొనుగోలు కేంద్రాల్లో గడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వసుమతి సీతారాములు, మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య,బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నల్ల మాస ప్రమోద్, నాయకులు కాలు నాయక్,గ్రామ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# బెంగాల్‌లో కమల వికాసం: తొర్రూరులో బీజేపీ శ్రేణుల సంబరాలు

తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మే 4: ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) బెంగాల్, అసోం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో ఘన విజయం సాధించిన సందర్భంగా తొర్రూరు పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది.సోమవారం తొర్రూరు అర్బన్ మరియు రూరల్ మండల అధ్యక్షులు పైండ్ల రాజేష్, గట్టు రాంబాబు ఆధ్వర్యంలో స్థానిక గెస్ట్ హౌస్ సెంటర్ వద్ద బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ సుపరిపాలనపై ప్రజలు నమ్మకం ఉంచి బెంగాల్, అసోం, పుదుచ్చేరిలలో అఖండ విజయాన్ని అందించారని తెలిపారు. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ నేతృత్వంలోని నియంతృత్వ పాలనకు ప్రజలు





చరమగీతం పాడారని, ఇది ఎందరో బీజేపీ కార్యకర్తల బలిదానాలకు దక్కిన గౌరవమని పేర్కొన్నారు. జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి సొంత గడ్డపై బీజేపీ జెండా ఎగురవేయడం గర్వకారణం.బెంగాల్ అభివృద్ధి కోసం మోడీ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.బెంగాల్ పోరాట స్ఫూర్తితో రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కూడా కమలం జెండా ఎగురవేస్తామని స్పష్టం చేశారు. బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు అలిసేరి రవిబాబు, మండల ప్రధాన కార్యదర్శులు నడిగడ్డ సందీప్, గుగులోత్ భాస్కర్, అమ్మాపురం ఉప సర్పంచ్ సిరిపాటి విశాల్, గడల శేఖర్, దూకుంట్ల విజయ, వెలగపూడి శోభా రాణి, సిహెచ్. విజయ్ కుమార్, గుండా సురేష్, గట్ల భరత్, గంధం రాజు, కొండపల్లి శ్రీను, బండి శ్రీనివాస్, శ్రీనివాస్ చారి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిగ్రీ ప్రవేశాలకు 'దోస్త్' సిద్ధం: ఈ నెల 7వ తేదీతో ముగియనున్న తొలి విడత గడువు

- తొర్రూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బొలగాని రాములు



తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మే 4: తొర్రూర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రవేశాల ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతోంది. 2026-27 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్ల కోసం దోస్త్ రిజిస్ట్రేషన్ మరియు హెల్ప్‌లైన్ సౌకర్యం అందుబాటులో ఉన్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బొలగాని రాములు ఒక ప్రకటనలో తెలిపారు.దోస్త్ మొదటి విడత రిజిస్ట్రేషన్ ఈ నెల 7వ తేదీతో ముగియనుంది.ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు వెంటనే నమోదు చేసుకోవాలి.రిజిస్ట్రేషన్ ప్రక్రియలో విద్యార్థులకు ఏవైనా సందేహాలు లేదా సాంకేతిక సమస్యలు ఎదురైతే సహాయం అందించడానికి కళాశాలలో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేశారు.విద్యార్థులు గడువు ముగిసే వరకు వేచి చూడకుండా వెంటనే తమ పేర్లను నమోదు చేసుకోవాలని, వెబ్ ఆప్షన్లలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, తొర్రూర్‌కు మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఉత్తమ విద్యా సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.మరిన్ని వివరాల కోసం ఈ క్రింది నంబర్లను సంప్రదించవచ్చు:98665 60960, 90597 62412, 98485 29152

# తొర్రూర్ అభివృద్ధికి బాటలు: 43 అంశాలకు మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవ ఆమోదం


- తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్

తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మే 4: తొర్రూర్ పట్టణ ప్రజలకు వేసవిలో తాగునీటి ఇబ్బందులు కలగకుండా చూడడమే లక్ష్యంగా తొర్రూర్ మున్సిపాలిటీ కీలక నిర్ణయాలు తీసుకుంది. సోమవారం మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంలో వేసవి కార్యాచరణతో పాటు మొత్తం 43 అభివృద్ధి అంశాలపై చర్చించి, సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.ఎండల తీవ్రత దృష్ట్యా తొర్రూరు పట్టణంలోని ఏ ఒక్క వార్డులోనూ నీటి ఎద్దడి రాకుండా పక్కా ప్రణాళికతో నీటిని పంపిణీ



చేయాలని అధికారులను ఆదేశించారు.పట్టణ ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుధ్య పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని,చెత్త సేకరణలో జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు.అన్ని వార్డులలో వీధి దీపాల నిర్వహణను మెరుగుపరచాలని, ఏవైనా మరమ్మతులు ఉంటే వెంటనే పూర్తి చేయాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా చైర్మన్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ.. కౌన్సిలర్లందరి సహకారంతో పట్టణ అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని, ప్రజల అవసరాలే ప్రాధాన్యంగా ఈ 43 తీర్మానాలు చేశామని తెలిపారు.మున్సిపల్ కమిషనర్ వక్కాల శ్యాంసుందర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం పట్టణంలో నీటి సరఫరా సజావుగానే సాగుతోందని, వేసవి ముగిసే వరకు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని వివరించారు. పారిశుధ్య సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటూ పట్టణాన్ని శుభ్రంగా ఉంచుతున్నారని పేర్కొన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్, కౌన్సిలర్లు చాపల బాపు రెడ్డి, బసనబోయిన ఐలమ్మ, కర్నె నాగరాజు, ముద్దసాని సురేష్ మరియు ఇతర వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమసమాజ స్థాపన బిఎస్‌పితోనే సాధ్యం: రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రామ్ శేఖర్



తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) మే 4: మహనీయుల ఆశయాల సాధనే లక్ష్యంగా, సామాజిక న్యాయం కోసం బహుజన్ సమాజ్ పార్టీ బిఎస్ పి ని అధికారంలోకి తీసుకురావడమే ధ్యేయంగా పనిచేయాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రామ్ శేఖర్ పిలుపునిచ్చారు.సోమవారం తొర్రూర్‌లో పర్యటించిన ఆయన,పలువురు మేధావులతో భేటీ అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.బుద్ధుడు, జ్యోతిరావు పూలే, డా. బి.ఆర్. అంబేద్కర్, మాన్యశ్రీ కాన్షీరాం గారల ఆశయాలను నిజం చేయాలంటే బిఎస్ పి అధికారంలోకి రావడం చారిత్రక అవసరం.రాష్ట్రంలోని మేధావులు, విద్యావంతులు, రైతులు మరియు సామాజిక మార్పును కోరుకునే ప్రతి ఒక్కరూ బిఎస్ పి కి అండగా నిలవాలి.తొర్రూర్‌లోని ఆర్ కే లీగల్ సర్వీసెస్ కార్యాలయంలో ప్రముఖ న్యాయవాది,అంబేద్కరిస్ట్ ఆర్కే మౌర్య ఘణపురం తో ఇబ్రామ్ శేఖర్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు.రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కలిసి నడవాలని కోరగా, మౌర్య సానుకూలంగా స్పందించారు.సమసమాజ స్థాపన కేవలం నినాదంతో సాధ్యం కాదు, అది బిఎస్ పి అధికారంతోనే సాధ్యమవుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు దయానంద్, పైసా శ్రీకాంత్, రవి, నాగరాజు, అశోక్, లక్ష్మణ్ మరియు మహిళా నాయకురాళ్లు శ్వేతశ్రీ, సౌమ్య, రజిత, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలపై ధర్నా చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

తొలి అక్షరం/రామన్నపేట మే 4: రామన్నపేట మండల కేంద్రంలో అన్ని గ్రామాలలో మార్కెట్ యార్డులో రైతుల యొక్క వరి ధాన్యం నెల రోజుల నుండి కుప్పలు కుప్పలుగా పేరుకపై ఉన్నప్పటికీ మార్కెట్లో ఉన్న ప్రభుత్వ యంత్రాంగం కొనుగోలు వేగవంతం చేయకుండా జాప్యం చేస్తూ మిల్లర్ల దగ్గర లారీ వెళ్ళినాక మీ ధాన్యంలో తరుగు ఉంది అని క్వింటాల్కు 5 కేజీల చొప్పున కట్ చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలియజేస్తూ ధర్నా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి సర్పంచులు కంభంపాటి శ్రీనివాస్ గర్దాస్ విక్రమ్ గొలుసుల సత్తయ్య పులిపలుపుల వీరస్వామి మాజీ ఎంపీటీసీలు పున్న వెంకటేశం ఎండి ఆమీర్



జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం బద్దుల రమేష్ ఎస్కే చాంద్ మందడి సాగర్ రెడ్డి మాజీ సర్పంచులు రేఖ యాదయ్య పిట్టె కృష్ణారెడ్డి నాయకులు మెట్టు శ్రీనివాసరెడ్డి బత్తుల వెంకన్న కోనూరు ముత్తయ్య బండ శ్రీనివాసరెడ్డి గంగుల రాఘవరెడ్డి బొల్లం సతీష్ బుర్ర శ్రీశైలం నక్క నరేందర్ జెట్టి శివప్రసాద్ ముక్కామల నరేందర్ కోళ్ల కిషన్ నల్ల సైదులు చిన్నపాక శ్రీనివాస్ ముక్కామల సత్తయ్య గుండు రమేష్ బత్తిని మహేష్ మద్యపురి పద్మయ్య బొడ్డుపల్లి రాజు కన్నెబోయిన వెంకటేశం రాస వెంకటేశ్వర్లు కంచి నరసింహ బొలుగుల కృష్ణ ఆవుల శ్రీధర్ జాల అమరేందర్ రెడ్డి కోనూరు లింగస్వామి వంగాల యాదయ్య వర్కల రమేష్ సింగం రోశయ్య చొప్పరి లింగయ్య మందడి నర్సిరెడ్డి చలమల్ల బిక్షం రెడ్డి వంగాల సాయి గంగాదేవి జంగయ్య గుండాల మల్లేశం వర్కల మల్లేశం తాడూరి జంగయ్య ముక్కామల శ్రీను రైతులు పాల్గొనడం జరిగింది

# ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలి

- తాలు,తరుగుడు పేరుతో రైతులను దోపిడీ చేయొద్దు
- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి

తొలి అక్షరం/రామన్నపేట మే 4: ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి తరుగుడు, తాలు పేరుతో రైతులను దోపిడీ చేయవద్దని, జిల్లా అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసి రైతుల సమస్యలు పరిష్కరించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిరిపురం గ్రామంలో గ్రామ సిపిఎం నాయకులతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది . ఈ సందర్భంగా మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో దాన్యం పోసి నెల రోజులు గడుస్తున్నా, అకాల వర్షాలు రైతుల్ని ఇబ్బందులు పెడుతున్న ప్రభుత్వం ధాన్యం కొనుగోలు వేగవంతం చేయకపోవడంతో తీవ్రమైన



ఇబ్బంది రైతాంగం ఎదుర్కొంటుందని వాపోయారు. ఆర్థిక భారం మోస్తూ వడ్లు పట్టినా కూడా తాలు పేరుతో కోతలు విధించడంతో కనీసం పెట్టిన పెట్టుబడి కూడా వెళ్ళని పరిస్థితి నెలకొన్నదని 6 వేలం కష్టపడిన రైతుకు చివరికి కన్నీళ్లు మిగులుతున్నాయని ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి మార్కెట్లలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్య తీసుకోవాలని అన్నారు. ఎండల తీవ్రత పెరగడంతో కనీసం మౌలిక సదుపాయాలు కల్పించడం లేదని, గన్ని బ్యాగులు లారీల కొరత లేకుండా చూడాలని, 26 కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు సమస్యలు పరిష్కరించకపోతే రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు బల్గురి అంజయ్య,శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, కూనూరు వెంకటేశం,దాడి మల్లారెడ్డి,అంబటి సురేందర్ రెడ్డి,బైరెడ్డి మల్లారెడ్డి,కట్ట లక్ష్మారెడ్డి,కట్ట భాస్కర్ రెడ్డి, కట్ట నరసింహారెడ్డి, కనుకుంట్ల జన్నారెడ్డి,కంకల సైదులు,మోటి రమేష్,కూనూరు మల్లేశం పాల్గొన్నారు.

